# రవికముడి

బొొ్రాగుహల ప్రక్కనుండి కొండవాలులో కిందకు దిగితే కనిపిస్తుంది ఆ అభ్రకపు గుహ. అటూ ఇటూ ఎత్తయిన కొండల మధ్య బొమ్మరాళ్లపై గంతులు వేస్తూ గలగలసాగే కొండవాగు, కొండ కింద తెల్లగా స్ఫటికంలా ధగ ధగా మెరిసే ఆ గుహలోనికి వయ్యారంగా పరుగులు తీస్తూంది.

ఆ అద్భుత దృశ్యాన్ని చూస్తూ మైమరచిపోతున్నాడు తేజ. అంతలో కెవ్వున ఒక స్త్రీ ఆర్తనాదం వినిపించేసరికి ఉలిక్కిపడుతూ వెనుతిరిగి చూసాడు. అల్లంత దూరంలో పొదల్లో ఎవరో పెనుగులాడుతున్న కలకలం. రివ్వున అటు పరుగెత్తాడతడు.

అక్కడ...

ఆ పొదల మధ్య నేలపై వెల్లకిలా పడి ఉంది ఒక పడుచు. చెదరిన వలువలతో కాళ్లుకుక్కల్లా పైన పడుతున్న ముగ్గురు యువకులతో నిస్సహాయంగా పెనుగులాడుతుందామె.

ఆ పాశవిక దృశ్యాన్ని చూస్తూ పట్టలేని ఉద్రేకంతో ఒక్క గెంతులో వారిని సమీపించాడు తేజ. పైనబడి ఆమెను ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్న మొదటి యువకుడ్ని బలంగా తన్నాడు ప్రక్కటెముకల మీద. రెండోవాడి గుండెలమీద. ఇంతలో లేచి పైకి రాబోతున్న మూడోవాడి గజ్జల్లో..

నిజానికి ముగ్గురు యువకుల్ని ఒక్కడు వట్టి చేతులతో కొట్టిపారేయడం సినిమాల్లోనే సాధ్యమవుతుంది. అయితే, అప్పటికే ఆ యువకులు మద్యం మత్తులో మునిగి ఉండడం, ఆపైన తేజ అకస్మాత్తుగా వచ్చి పైనబడడం, అదీ రావడంతోనే అలా వైల్డ్‌గా ఎటాక్ చేయడం వారిని దిగ్భ్రాంతుల్ని చేసింది.

అందులో తేజ కాస్త ఒడ్డూ పొడుగూ వున్న మనిషి కాలేజ్ రోజుల్లో సరదాగా నేర్చు

A

అడల్ట్స్ ఓన్లీ కథ!



సుంకరి రామప్రసాద్

కున్న కిక్ బాక్సింగూ అక్కరకు వచ్చింది. వారు ఆ దిగ్భ్రమలోంచి తేరుకుని ఎదుర్కొనే లోగానే వారిని చావచితకదన్నాడతడు. అతడి ధాటికి తట్టుకోలేక కాళ్లకు బుద్ధి చెప్పారు వారు.

వాళ్లు పూర్తిగా కనుమరుగయ్యాక అంతవరకూ భీతహరిణిలా చెట్టుచాటున దాక్కున ఆమె బయటకు వచ్చింది. ఉబికి వస్తున్న కన్నీటిని ఆపుకుంటూ చేతులు జోడించి అతనికి నమస్కరించింది.

అప్పుడు చూసాడతడు ఆమెను.

నిగనిగలాడే నల్లని నేరేడు పండు చాయ. అడ్డ పంచెలా మూడు పొరలుగా చుట్టిన మోకాళ్లు దిగని చీరకట్టు దాచలేకపోతున్న పరువాల పరవళ్లు క్షణానికోసారి బెదురుగా రెప్పవాల్చే ఆల్చిప్పల్లాంటి సోగకళ్లు.

రెండు క్షణాలపాటు చూపులు మరల్చుకోలేకపోయాడతడు.

ఆమె పేరు చంద్రి. దూరంగా కన్పించే కొండల్లోని గూడెం పిల్ల. బొర్రా సంతకు వచ్చింది. గూడేనికి తిరిగి వెళుతుంటే త్రోవలో ఆ యువకులు అడ్డుపడ్డారు. బొర్రాగుహల్ని చూడ్డానికి వచ్చారల్లే ఉంది. ఓ చెట్టు కింద కూర్చుని మందు కొడుతుంటే ఆ వంకే వెళుతున్న చంద్రి కనిపించింది. తాగిన విస్కీ ఇస్తున్న కిక్కు. ఎదురుగా పరువాలతో ఊరిస్తున్న పడుచుపిల్ల. ఇంకేముంది? వేటకుక్కల్లా ఆమె వెంటపడ్డారు.

అతడు ఒక్కొక్క ప్రశ్నా వేస్తుంటే, దుఃఖాన్ని దిగమింగుకుంటూ జరిగిందంతా వివరంగా చెప్పిందామె.

''ఎక్కడ మీ గూడెం?'' అడిగాడతడు.

''అదిగో ఆ ఏరుదాటితే కొండ. ఆవల కోన. ఆడే మా గూడెం''

''ఇప్పుడు ఒక్కదానివీ వెళ్లగలవా?''

వెళ్లగలనన్నట్టు తలాడించిందామె. కానీ ఎగిసిపడుతున్న ఆమె గుండెలు, ఆ బెదురు చూపులు ఆమెలోని భయాన్ని చెప్పకనే చెబుతున్నాయి.

ఆమెలోని



బెదురును గమనించాడతడు. ''పద, ఆ ఏరు దాటే వరకూ నేనూ తోడు వస్తాను''

ఆమె కళ్లు మిలమిలా మెరిసాయి. ఒక్క ప్రక్కన పడివున్న గంపను తీసి నెత్తిన పెట్టుకుని ఉత్సాహంగా ముందుకు అడుగు వేసింది. ఆమె వెనుక అతడు.

''ఒంటిదానివయ్యావేం?'' అడిగాడతడు.

''ఈ రేతిరి జాతర సామీ! అందుకే నేస్తులంతా ముందే పోయారు. సరుకు సెల్లక నేను కాస్త ఎనక బడ్డా''

''జాతరా?''

''ఇయ్యాల పున్నమి సామీ! కాముడి పున్నమి. మా కోనలోని కామమ్మ గుడి ముంగల పెద్ద బయలు. దాని మద్దిన పెద్ద నెగడేస్తరు. నాలుగు గూడెపోళ్లూ ఈ రాతిరి ఆడకి చేరాల. పుట్టతేనె, పళ్లూ, జింకో, దుప్పో, ఏదుపందో ఏది ఏట పడితే అది, కాల్చిన ఏట మాంసపు ముక్కలు ఆకు దొన్నెల్లో పెడతారు. ఆపైన ఇప్పసారా ఏరై పారుద్ది. ఎవురి కెంత కావలిస్తే అంత. అన్నీ. డోళ్లూ, డప్పులూ, వాసెకోళ్లూ- ఓలమ్మో ఒకటే మోత. ఆడే వోరూ పాడే వోరూ, సెట్టాపట్టాలేసుకుని సిందులేసే వోరూ- మా సంబరంగుంటది. సివరగా...'' అంతవరకూ ఉత్సాహంగా చెప్పిన చంద్రి చెప్పడం ఆపేసరికి ''ఊ! చివరగా... ఏంటి చెప్పూ'' అంటూ రెట్టించాడతడు ఆత్రంగా.

''సీకటి సిక్కబడ్డాక, మింట సెంద్రయ్య పొడుచుకొచ్చాక.. అప్పుడు - రైకల పండగ మొదలవుతాది'' బిడియంగా, తడబడుతూ లోగొంతుతో చెప్పిందామె.

''రవికల పండగ''

ఎప్పుడో చదివిన 'ఇండియన్ ట్రైబల్ కల్చర్స్' పుస్తకంలో వివరంగా రాయబడిన ఆ పండగ విశేషాలు గుర్తుకు వచ్చాయి అతనికి.

''ఆ పండగలో ఏం చేస్తారో చెప్పనా?'' ఉత్సాహంగా అన్నాడతడు. ఆశ్చర్యంగా చూసిందామె అతడి వంక.

''చంద్రోదయం అయిన వెంటనే యువతులంతా తమ రవికల్ని విప్పి ఒకచోట కుప్పలా పోసి, చెట్ల మాటున దాక్కుంటారు. యువకులకు కళ్లకు గంతలు కట్టి ఆ రవికెల కుప్ప దగ్గర విడిచిపెడతారు. కులపెద్ద శంఖం ఊదగానే చేతితో తడుముతూ ఆ కుప్పలోంచి తలా ఒక రవికెను చేజిక్కించుకుంటారు ఆ యువకులు. కళ్లకు కట్టిన గంతలు విప్పుకొని ఆ యువతులు దాక్కున్న తోపులోనికి పరుగు తీస్తారు తమ చేతు

## కైఫ్ ఇమేజ్

**చెం**పుకు చారడేసి కళ్ళున్న కత్రినా కైఫ్ ఇపుడు హాట్ ఫేవరెట్ అయిపోయింది. ఎప్పుడూ బిజీగా ఉండే ఈ తార 'బూమ్'తో కొత్త ఇమేజ్‌ని సంపాదించుకుంది. 'కైజాద్ గుస్తాద్, అయేషాష్రాఫ్‌లు చాలా మంచివారు. నా తొలిచిత్రం గురించి ఎన్నో అంచనాలున్నాయి. చిత్రం ఎలా ఉన్నా నా మనోధైర్యం మాత్రం సడలదు. ఇమేజ్ గురించి నేను ఏమీ పట్టించుకోను. నా పనినేను చేసుకుపోతాను. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల గురించి నాకంతా అవగాహన లేదు. పరిస్థితుల్ని ఇప్పుడిప్పుడే ఆకళింపుచేసుకుని ప్రేక్షకుల నాడిని పసిగడుతూ మంచి చిత్రాల్లో నటించడానికి కృషిచేస్తున్నాను' అంటోందీభామ.

లలోని రవికెలు ఎత్తి చూపిస్తూ.

తమ రవికె ఎవరి చేతికి చిక్కిందో గుర్తించి, ఆ యువకుని చేయి పట్టి పక్కకు లాగుతారు ఆ యువతులు. ఆ రాత్రికి తమ పరువాల పక్కనూ పంచుతారు. అంతేనా?''

అతడి మాటలు వింటూ ఆమె సిగ్గులమొగ్గే అయింది. చెంపలు కెంపులవుతుంటే 'నిజమేన న్నట్టు' తలాడిస్తూ ''మా రగస్యాలు మీకు సానా తెలుసే'' అందామె బిడియంగా.

అంతవరకూ మామూలుగా మాట్లాడుకుం టున్న వారిలో 'ఆ రవికల పండగ' ప్రస్తావన వచ్చిన క్షణం నుంచీ ఏదో తెలియని అలజడి.

ఏకాంత కాంతారంలో కాంత చెంత నిలుస్తే ఎంత బుద్ధిమంతుడ్నయినా కంతుడు విడిచిపెడ తాడా? కవ్వింతలు రేపడూ!

ఓరగా ఆమె వంక చూసాడతడు.

నగ్నంగా కనిపిస్తున్న వెన్నుపై విరిసీ విరియని మొగ్గలా రవిక ముడి. ముడిని ముద్దాడి బాహు మూలాలను మీటుతూ ముందుకు పరుగులు తీసాయి అతడి వాడిచూపులు. అడుగుల వడికి అల్లరిగా ఊగుతూ వల్లెవాటును నిలువనీయని ఎత్త యిన ఆమె యవ్వనగిరులు. చిలిపిగా కదులుతున్న ఆమె నిండయిన పిరుదులు.

సభ్యత కాదని తెలిసి కూడా కను విందు చేస్తున్న ఆ అందాల చిందుల నుంచి చూపులు తిప్పుకోలేకపోయాడ తడు.

ఆడవాళ్లకు వెనక కూడా కళ్లుంటా యంటారు. ఆమెకు తెలుస్తూనే ఉంది చురుక్కుమనిపిస్తున్న అతని చూపు ల్లోని వాడి, వేడి. ఆమెకూ అదోక ఆటలా ఉంది. ఆనందంగా ఉంది. ఆమెకు మైమరపే అయింది.

అవును మరి! పోరాటంలో అతని బలాన్ని చూసింది. ఆరడుగుల అతని అందాన్ని చూసింది. ఒంటరినని తోడు వస్తున్న అతనిలోని నేస్తాన్నీ చూసింది. సదివినోడు, సక్కనోడు, తనని ఆదుకు న్నోడు తన అందాల్ని చూసి మురిస్తే తనకు మైమరపు కాదూ!

మదినిండిన ఆనందం పొంగి, నవ్వై, పెదవుల పువ్వై విరబూస్తుంటే మునిపంట నొక్కి, క్రీగంట చూసింద తన్ని.

తరుణి చూపు మరుని విరితూపై కస్సున నాటిందో చూపులతో ఆబగా ఆమె అందాలను దోచేస్తూ ఆమెకే పట్టు బడడంతో కలవరపడ్డాడో- కంగారుగా పక్కకు చూపులు మరల్చాడు. చూపే కాదు- అడుగూ తడబడింది.

తూలిన కాలికింద ఏదో మెత్తగా పడినట్టనిపిం చింది. మరుక్షణం పాదంపై నిప్పురవ్వతో కాల్చి నట్టు భగ్గున మంట.

''అమ్మా!'' అంటూ కెవ్వున అరిచాడతడు.

''ఏంది సామీ!'' గిరుక్కున వెనుతిరిగి అతన్ని సమీపిస్తూ అడిగిందామె కంగారుగా.

''ఏదో కుట్టినట్టుంది'' బాధతో కుడికాలి పాదాన్ని విదలిస్తూ అన్నాడతడు.

''ఏదీ చూడనీ'' అంటూ మోకాళ్లపై వంగి అతని పాదాన్ని ఎత్తి పట్టుకుని చూసింది. కాలి చీలమండపై జంట పుట్టుమచ్చల్లా రెండు నల్లని గాట్లు.

''పురుగు కుట్టింది సామీ!'' అంటూ చుట్టూ కలియచూ సింది. వారికి రెండు అడుగుల దూరంలో మెలికలు తిరుగుతూ పొదల్లోకి జరజర పాకుతూ పోతున్న నల్లతాచును చూస్తూ ''ఓలమ్మో! విషప్పురుగే'' అందామె. పామును చూసిన అతడు భయంతో నిట్రాటలా బిగు సుకుపోయాడు.

''బయమెందుకు సామీ! నేనున్నాగా'' అంటూ గంపలోని చురకత్తిని తీసి కాటుకు రెండంగుళాల పైన గాటు పెట్టింది. చీర చెంగు చింపి రక్తప్రసరణ కాకుండా కట్టుకట్టింది. కాటు వేసిన భాగాన్ని పంటితో అదిమిపట్టి మూడుసార్లు విషాన్ని పీల్చి ఊసేసింది. తట్టలోని తాబేటి కాయను తీసి నీళ్లతో కాటును కడిగింది. తనూ నోటిని శుభ్రం చేసుకుంది.

''ఇది మన్నెం సామీ! పురుగూ పుట్రా నిత్తెం మా పాదాల మీదే పరుగులు తీస్తాయి. ఏడ పురుగుంటాదో ఆ పొదల్లోనే మందుంటాది. మాకుంటాది. మనం నిబ్బరంగుండాల. పురుగు కుడితే మొదట గుండె దిటవు గుండాల''

ఇలా చెప్పడం, అలా పొదల్లోకి చెంగున ఓ గెంతు వేయడం, దోసిలి నిండా ఏవో చివుర్లనూ, వేళ్లనూ తెచ్చి నలిపి పసరు పిండి కాటుమీద వేయడం, ఇంత పసరును ఆకుదొన్నెలో పిండి అత నితో తాగించడం.

ఓ వంక తనకు ధైర్యాన్ని చెబుతూనే ఆమె చేస్తున్న వైద్యాన్ని అబ్బురంగా చూస్తున్నాడతడు.

అంతలో రివ్వున చల్లనిగాలి కెర టంలా బలంగా తాకేసరికి ఉలిక్కిప డుతూ ఆకాశం వంక చూసిందామె. నల్లని ఏనుగుల గుంపు కదలివస్తున్నట్టు నైరుతి దిక్కు నుంచి కారుమేఘాలు కమ్ముకువస్తున్నాయి. అతడూ చూసాడు.

''వాన వాచ్చేటట్టుంది సామీ''

## కొత్త జీవితం

**ఎవరి జీవితమైనా ఎప్పుడూ ఒకేలా సాగదు. తెలుగు సినిమా రంగంలో ఒక వెలుగు వెలిగిన నగ్మాకి ఇప్పుడు ఎలాంటి ఆఫర్లు లేవు. ఒక వేళ అప్పుడప్పుడూ వచ్చినా ఏవో ఐటెం నెంబర్ సాంగ్స్, అత్త, వదిన పాత్రలే తప్ప గ్లామర్ ఉన్న పాత్రలు ఇక వచ్చే ఛాన్స్‌లేదు. అలాంటప్పుడు తనకున్న గ్లామర్‌తో అందర్నీ ఆకట్టుకోవడానికి ఆమె ఒక నిర్ణయం తీసుకుంది. ఆమె తనపేరుతో ఒక బొటిక్‌ని ప్రారంభించింది. కొత్త జీవితం తనకెంతో సంతృప్తినిస్తోం దని చెబుతోంది నగ్మా. కోటి విద్యలు కూటి కొరకే అని ఎందుకన్నారో నగ్మాకి ఇప్పుడు అనుభవైక వేద్యమవుతున్న ట్టుంది.**



అందామె.

ఔనన్నట్టు నీరసంగా తలాడిస్తూ ''ఇక నువ్వెళ్లు చంద్రీ! మీ జాతరకు వేళవుతుంది. నేను మెల్లగా వెళ్తాలే'' అన్నాడతడు.

''మంచారే! ఒంటిదాన్నని తోడొచ్చినోర్ని ఇట్టా ఈ పట్నొగ్గేసి ఎట్టా పోతా సామీ! పద! వానొచ్చే లోగా ఏదో నీడను చేరాల'' అంటూ చుట్టూ కలియజూసింది.

అంత దూరంలోని అభ్రకపు గుహ ఆమె కంట బడింది. ఏరు గుహలోంచే పారుతున్నా, ఓ పక్కంతా ఇసుక మేట వేసి పెద్ద దిబ్బలా ఉంది.

''ఆడకి పోదాం సామీ'' అంటూ అతన్ని చేయి పట్టుకుని నడిపించసాగింది.

అతనికి చెప్పలేనంత నీరసంగా వుంది. గుండెల్లో సన్నగా వణుకు. పది అడుగులు వేసేస రికి పూర్తిగా అలిసిపోయాడు. ఏరును సమీపించే సరికి ఇక శక్తిలేక నిస్త్రాణగా ఇసుకలో కూలబ డ్డాడు.

అదే క్షణంలో చిటపటమంటూ చినుకులు ప్రారంభమయ్యాయి.

ఆమె కంగారుగా అతన్ని బలవంతంగా లేవదీ సింది. తట్టను ఒడ్డునే వదిలేసి, అతన్ని తన వీపుపై మూటలా వాల్చుకుంది. అతడు సంకోచిస్తుంటే తనే చొరవగా అతని చేతిని తన నడుముకి చుట్టు కుంది.

''గట్టిగా పట్టుకో సామీ!'' అంటూ మెల్లగా ఏటిలోకి దిగిందామె. అక్కడ మొలలోతు. వెనుక నుంచి గాఢంగా కౌగిలించుకున్నట్టు ఆమెపై పూర్తిగా వాలిపోయి ఉన్నాడతడు.

అతడు విడుస్తున్న ఊపిరి ఆమె చెంపలను వెచ్చగా తాకుతూంది.

వివశత్వంతో ఆమెకూ అడుగులు తడబడుతు న్నాయి. ఒక్కొక్క అడుగే మెల్లగా వేస్తూ అలాగే ఏరును దాటి ఆ గుహలోని ఇసుక దిబ్బపైకి అతన్ని చేర్చిందామె.

ఆమె చీరా, అతని ప్యాంటూ పూర్తిగా తడిసిపో యాయి. కాస్త పక్కకు పోయి తడిచీ రను పిండుకుంది.

ఆమె చెప్పడంతో మెల్లగా ఓపిక తెచ్చుకుని షర్టును విప్పి పంచెలా మొలకు చుట్టుకుని నీళ్లు కారుతున్న ప్యాంటును విప్పదీసాడు. ఆమే దాన్ని పిండేసి ఆరబెట్టింది.

వర్షం ఇంకా పెద్దదయింది.

నిస్త్రాణగా వెనక్కు చేరబడుతూ- ''నిద్రొస్తూంది చంద్రీ'' అన్నాడతడు.

చెర్నాకోలాతో ఛెళ్లున చరిచినట్టు ఉలిక్కిపడిందామె. పాముకాటుకు మందు చెబుతూ తన అయ్య చెప్పిన మాటలు గుర్తుకువచ్చాయి.

''ఇసప్పురుగు కుట్టిన మడిసి నిబ్బరంగుం డాల. తెలివిమీదుండాల. పక్క ఎచ్చగుండాల. వళ్లు సల్లబడ్డా, కంట కునుకుబడ్డా పేనానికే పెమాదం''

''నిద్రపోకు సామీ పెమాదం'' అంటూ అతన్ని పట్టి లేపి కూర్చుండబెట్టింది. అతని వళ్లు చల్లగా తగిలేసరికి ఝల్లుమంది ఆమె గుండె. అతని అరచేతుల్నీ, పాదాలను రుద్దుతూ నిద్ర పోకుండా అతన్ని మాటల్లో పెట్టింది.

తన ఊరు, పేరు, చదువూ, ఆపైన వైజాగ్‌లో చేస్తున్న ఉద్యోగం.. ఇలా కష్టం మీద నాలుగు మాటలు మాట్లాడాడు.

మాట్లాడుతున్నా ఏదో మైకం కమ్మేసినట్టు మగతగా తల వాల్చేస్తున్నాడు.

వర్షం కాస్త తెరిపి ఇచ్చేసరికి చీకట్లు చిక్కబ డ్డాయి. చుక్కలు మెలుచుకు వచ్చాయి. జాతర మొదలైనట్టు తెలుపుతూ దూరంగా వినిపిస్తున్న డప్పులమోత. అయితే అవేమీ ఆమెకు పట్టటం లేదు. ఆమె ధ్యాసంతా అతని మీదే.

ఎన్ని చేస్తున్నా మగతతో అతని కళ్లు మూతలు పడుతూనే వున్నాయి. చలిగాలికి వళ్లు ఇంకా చల్లబ డసాగింది. తనకు ఏదో అయిపోతుందన్న భయంతో అతని గుండెలు ఎగిసిపడుతున్నాయి. ఏటి సేసైనా సామిని బతికించుకోవాల అనుకుం దామె.

కాస్త అయినా నిద్రమత్తు పోతుందని పైట చెంగును తడిచేసి అతని కళ్లపై అద్దింది. ముఖాన్ని పైటతో తుడుస్తుండగా గమనించిందామె. అతడు పయ్యెదలేని తన గుండెలనే చూస్తున్నాడని, అదీ కళ్లార్పకుండా.

ఆ క్షణం అర్థమయింది ఆమెకు. నిద్రను పార ద్రోలి అతని కంటిని కట్టిపడేసేది తన వంటి సొంపులేనని. తానేంటి చేయాలో లీలగా తెలు స్తోంది ఆమెకు. కానీ లోలోన ఏదో సంశయం. అంతలో...

పూరించిన శంఖధ్వని ఆమె చెవులకు చేరింది. అది రవికెల పండగ ప్రారంభానికి సంకేతం. ఆమె కది అమ్మోరి ఆనతిలా అనిపించింది.

రవికముడిని విప్పి రవికను తీసి కిందపడే సింది. అతడు ఆశ్చర్యంగా చూస్తున్నాడు. అతని ప్రమేయం లేకుండానే అతని చేతివేళ్లు ఆ రవికను అందిపుచ్చుకున్నాయి. తమ కట్టుబాటును నిలబె ట్టింది ఆ కామమ్మ తల్లేననుకుని రవిక పట్టిన అతని చేతిని ప్రేమగా గుండెల కానించుకుంది.

పయ్యెదెప్పుడు తొలగిందో, చీర చెదరి నేలకె ప్పుడు జాలువారిందో ఆమెకే తెలియదు. ఎగిసిన నీలిసంద్రపు కెరటంలా ఉధృతంగా అతన్ని నిలు వెల్లా చుట్టేసిందామె తమకంగా.

ముద్దులే సుద్దులైన పొద్దులో నిద్దురకెప్పుడో పద్దు చెల్లింది. రగిలిన కోర్కెల కొలిమిలో మరగిన వారి పరువాల పోరు, కాముని క్రీడ పున్నమి మలిగి, వెన్నెల కరిగి, వేకువ రేకులు విచ్చుకునే వరకూ సాగుతూనే వుంది.

★ ★ ★

''నా ప్రాణాన్ని నిలపడం కోసం ఎంత త్యాగం చేశావు చంద్రీ?'' అన్నాడతడు ఆర్తిగా ఆమె గుండెల్లో ముఖాన్ని దాచుకుంటూ. అతని ముంగురుల్ని ప్రేమగా నిమిరిందామె.

''సామీ అని అందర్నీ పిలవమయ్యా! అయ్యా అంటాం. దొర అంటాం. మనువాడిన వాడిన యినా మామా అంటాం. గుండెల్లో కొలువుంచి నొన్నే సామీ అంటాం.

పేనం కన్నా మిన్న మానం. నీ పేనాన్ని అడ్డేసి నా మానాన్ని నిలిపినావు. మానం పోయినాక నా పేనం నిలిచేనా సామీ! నా పేనాన్నీ నిలిపినావు. మరి నీ పేనానికే పెమాదమొస్తే ఎట్టా ఊరుకోగల నయ్యా?''

''మరి గూడెం?''

''ఎలేస్తారు. ఎయ్యనీ సామీ! అమ్మోరు లేదూ! ఆనతిచ్చిన తల్లి ఆదుకోదూ?''

చటుక్కున ఆమె చేతిని అందుకుని తన గుండెలకు ప్రేమగా పొదువుకున్నాడు. 'నా ప్రాణాన్ని నిలబెట్టిన నిన్ను విడిచి పెడతానా చంద్రీ! నా ప్రాణంగా చూసు కుంటాను'

పెదవులు వీడని అతని గుండెల్లోని భావం కరిగి, కన్నీరై కన్నుల్లో చిప్పిల్లు తూంది.

ఆమెకు తెలుస్తూంది అతని గుండెల సడి. తడి. పట్టలేని ఆనం దంతో తన చేపట్టిన అతని చేతిని మురిపెంగా ముద్దాడి, అతని గుండెల్లో గువ్వలా ఒదిగి పోయిందామె.

☆

